"మధురమైన పిల్లలూ - ఇప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళాలి కావున దేహ భానాన్ని వదులుతూ వెళ్ళండి, నేను ఇంత బాగున్నాను, ధనవంతుడను, ఇదంతా వదిలి స్వయాన్ని ఆత్మగా భావించండి"

ప్రశ్న:- ఏ నిశ్చయము లేక ధారణ ఆధారంగా పిల్లలైన మీరు తమ చాలా ఉన్నతమైన భాగ్యాన్ని తయారుచేసుకోగలరు?

జవాబు:- మొదట నేను ఆత్మను అన్న నిశ్చయం కావాలి. ఇప్పుడు మేము శరీరాన్ని వదిలి తిరిగి ఇంటికి వెళ్ళాలి, కనుక ఈ ప్రపంచం పట్ల మనసు పెట్టుకోకూడదు. 2. మమ్మల్ని చదివించేవారు మరియు తోడుగా తీసుకువెళ్ళేవారు శివబాబా, వారి శ్రీమతంపై మేము నడుచుకోవాలి. శ్రీమతంపై నడుస్తూ తమ మరియు తమ మిత్ర-సంబంధీకుల కళ్యాణం చేయాలి. ఏ పిల్లలైతే శ్రీమతంపై నడుచుకోరో లేక ఎవరికైతే చదివించే తండ్రిపై నిశ్చయం లేదో, వారు దేనికీ పనికిరారు. వారు నడుస్తూ-నడుస్తూ మాయమైపోతారు. ఉన్నతమైన అదృష్టాన్ని తయారుచేసుకోలేరు.

గీతము:- ఓం నమః శివాయ... (ఓం నమో శివాయ...)

ఓంశాంతి. పిల్లలు కూర్చొని ఉన్నారు మరియు బాబా ఎదురుగా కూర్చున్నామని తెలుసు. ఏ సన్యాసులు, మిత్ర-సంబంధీకులు మొదలైనవారి ఎదురుగానైతే కూర్చోలేదు. మీకు తెలుసు, మేము తప్పకుండా అతి మధురమైన తండ్రి, ఎవరినైతే మేము జన్మ-జన్మాంతరాలుగా స్మృతి చేస్తామో, వారి ఎదురుగా కూర్చున్నాము. మనం కూడా జీవిస్తూనే వారికి పిల్లలుగా అయ్యాము. సన్యాసులకైతే ఫాలోవర్స్ తయారవుతారు. ఉండడమైతే తమ ఇళ్ళలోనే ఉంటారు కదా. వారు ఫాలోవర్స్ అని చెప్పుకుంటారు, కానీ ఫాలో చేయరు. పిల్లలైన మీరు ఫాలో చేయాలి. బుద్ధిలో ఇది గుర్తుండాలి - మేము ఆత్మ, బాబా ఎక్కడికైతే వెళ్తారో, అక్కడికి మేమూ వెళ్తాము. నిరాకార బాబా పరంధామం నుండి, పతితులను పావనంగా చేయడానికి ఇక్కడకు వచ్చారు. రావడమైతే పతిత ప్రపంచంలోకి, పతిత శరీరంలోకి వస్తారు. ఎవరైతే మొదటి నంబరులో పావనంగా ఉన్నారో, ఎవరైతే 84 జన్మలు అనుభవించారో, వారిలో కూర్చుని ఇవన్నీ అర్థం చేయిస్తారు. ఇక్కడ చాలా మంది పిల్లలు కూర్చున్నారు. టీచర్ ఏమైనా ఒక్కరికి చదివిస్తారా ఏమిటి? భగవానువాచ, కేవలం అర్జునుడి కోసం మాత్రమేనని ఇలా అయితే ఉండజాలదు. పిల్లలకు తెలుసు, ఆత్మలైన మేము తండ్రి ఎదురుగా కూర్చుని ఉన్నాము. ఇతర ఏ సత్సంగంలోనూ ఈ విధంగా భావించరు. మీకు అర్థం చేయించడం జరుగుతుంది, ఇప్పుడు మీరు తిరిగి వెళ్ళాలి, శరీరాన్ని అయితే ఇక్కడే విడిచిపెట్టాలి, అందుకే దేహ భానాన్ని వదులుతూ వెళ్ళండి. నేను ఇంత బాగున్నాను, ధనవంతుడను, ఇదంతా విడిచిపెట్టాలి. నేను ఆత్మను అనేది నిశ్చయం చేసుకోవాలి. తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ తండ్రితో పాటు వెళ్ళాలి. శివబాబా అంటారు, నాకైతే దేహాభిమానం ఉండజాలదు ఎందుకంటే నాకు నా దేహమైతే లేదు. మొదట, ఎప్పుడైతే ఆత్మలైన మీరు నా వద్ద ఉండేవారో, అప్పుడు మీకు కూడా ఈ దేహాభిమానం ఏమైనా ఉండేదా. తర్వాత మీరు 84 జన్మల పాత్రను అభినయించారు. మేము రాజ్య భాగ్యాన్ని తీసుకున్నాము, తర్వాత ఓడింపబడ్డాము అని మీరు అంటారు. ఇప్పుడు మళ్ళీ మిమ్మల్ని తిరిగి ముక్తిధామానికి తీసుకువెళ్ళేందుకు వచ్చాను. శరీరాలనైతే తీసుకువెళ్ళను. ఇది పాత శరీరము, ఈ భానాన్ని అయితే బుద్ధి నుండి తొలగించాలి. ఉండడం కూడా తమ గృహస్థ వ్యవహారంలోనే ఉండాలి. ఇదేమీ సన్యాస మతం కాదు. తమ ఇళ్ళు-వాకిళ్ళను కూడా సంభాళించుకోవాలి, వారైతే వదిలి వెళ్ళిపోతారు. తండ్రి పిల్లల ద్వారా వీటిని వదిలించరు. తండ్రి అంటారు, మీరు మీ పిల్లలకు - శివబాబాను స్మృతి చేయండి అని గుర్తు తెప్పించండి. అర్థం చేయిస్తూ ఉన్నట్లయితే వారికి కూడా శివబాబా పట్ల ప్రేమ కలుగుతుంది. శివబాబా ఎంత మధురమైనవారు మరియు ప్రియమైనవారు. అందరినీ ఇక్కడ కూర్చోబెడితే, పిల్లలను ఎవరు సంభాళిస్తారు. అలా ఇక్కడ చాలా మంది పిల్లలు ఉన్నారు - వారు ఇక్కడి నుండి శరీరాలను వదిలి వెళ్తారు, మళ్ళీ ఇంకొక జన్మ తీసుకుని తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునేందుకు వస్తారు, కలుసుకుంటారు కూడా. ఈ నిశ్చయముండాలి - మేము ఆత్మ, ఈ శరీరాన్ని వదిలి తిరిగి వెళ్ళాలి. ఇక్కడ మన మనసు లగ్నమవ్వదు. సన్యాసులు, బ్రహ్మతత్వంలో లీనమైపోతామని అంటారు. అనేక మత-మతాంతరాలున్నాయి, ఇక్కడైతే ఒక్క తండ్రి మాత్రమే ఉన్నారు. పిల్లలైన మనల్ని తిరిగి తీసుకువెళ్ళేందుకు తండ్రి వచ్చారు. సత్యయుగంలో ఈ ధర్మాలన్నీ లేవు. ఇప్పుడు సత్యయుగం స్థాపనవుతుంది. ఇప్పుడు బాబా రీ-ఇన్కార్నేట్ అయ్యారు (మళ్ళీ అవతరించారు). ఇప్పుడు మీరు రిజువనేట్ (పునర్జీవితులుగా) అవుతున్నారు. మళ్ళీ అవతరించారు అని ఒక్కరి కోసమే చెప్తారు. చాలా మంది

పిల్లలు రాస్తారు - బాబా, మా జీవితంలో మంచి పరివర్తనే వచ్చింది, అప్పుడప్పుడు కాస్త కోపమొస్తుంది అని. అవును పిల్లలూ, ఇదైతే తప్పకుండా జరుగుతుంది. అనారోగ్యము వెంటనే ఏమైనా తొలగిపోతుందా ఏమిటి? అన్ని గుణాలు తొలగుతూ-తొలగుతూ నిర్గుణులుగా అయిపోయారు. ఇప్పుడు సర్వగుణవంతులుగా అవ్వాలి. మీకు అపారమైన ధనం లభిస్తుంది. అక్కడ లోభం యొక్క మాటే లేదు. ఇక్కడ లోభానికి వశమై ఎన్ని దొంగతనాలు మొదలైనవి చేస్తారు. ఆఫీసర్ల నిర్లక్ష్యం వలన ధాన్యపు గోదాములు పాడైపోతాయి, ఆ తర్వాత కాల్చేస్తారు. ఇక్కడైతే మనుష్యులు ఆకలితో చనిపోతారు. మమ్మల్ని శివబాబా చదివిస్తారని మీరు భావిస్తారు. మొదట ఎప్పటివరకైతే శివబాబా మమ్మల్ని చదివిస్తారు అన్న నిశ్చయం ఉండదో, వారు దేనికీ పనికిరారు. బాబా అర్థం చేయించారు, మీ ఆత్మ పతితంగా అయ్యింది, ఇప్పుడు పావనంగా అవుతుంది. శ్రీమతంపై తప్పకుండా నడుచుకోవాలి. తమ మతాన్ని నడిపించకూడదు. శ్రీమతం ఆధారంగా మిత్ర-సంబంధీకుల కళ్యాణాన్ని చేయాలి. ఉత్తరం రాయాలి. శ్రీమతం ఆధారంగా రాయకపోతే అకళ్యాణం చేస్తారు. దాచిపెట్టుకుని ఉత్తరాలు రాసేవారు చాలామంది ఉన్నారు. శిక్షకుడైన తండ్రి కూర్చుని ఉన్నారు, కనుక బాబాకు చెప్పాలి. బాబా మీకు ఎలాంటి ఉత్తరం రాయడం నేర్పిస్తారంటే, దానితో చదివేవారి యొక్క రోమాలు నిక్కబొడుచుకుంటాయి. బాబా వద్దు అని అనరు, యుక్తియుక్తంగా సంబంధాలను నిర్వర్తించాలి. లేదంటే ధర్మం ఇంటి నుండి మొదలవుతుంది అనేది ఎలా జరుగుతుంది. చాలామంది ఎవరైతే శ్రీమతంపై నడుచుకోరో, వారు మాయమైపోతారు. అదృష్టంలో లేకపోతే నడుచుకోలేరు. అలా చాలా మంది పురుషులు వస్తారు - వారి స్త్రీలు రారు, వారు నమ్మరు. శివబాబా రాస్తారు, మీరైతే బలహీనంగా ఉన్నారు, వారికి కూడా అర్థం చేయించండి. ఆజ్ఞను పాటిస్తానని నీవైతే ప్రతిజ్ఞ చేసావు. మీరు మీ స్త్రీనే వశం చేయలేనప్పుడు, వికారాలను ఎలా వశం చేసుకోగలరు. స్త్రీని తమ చేతిలో పెట్టుకోవడము, ప్రేమగా అర్థం చేయించడము మీ కర్తవ్యము. శాస్త్రాలలో అన్నీ ఈ సమయానికి సంబంధించిన విషయాలే రాసి ఉన్నాయి. బ్రాహ్మణులైన మీరు కూడా మొదట అవివేకులుగా ఉండేవారు. ఇప్పుడు బాబా బుద్ధివంతులుగా తయారుచేసారు.

శివబాబా, 5 వేల సంవత్సరాల క్రితం ఇటువంటి పాత్రనే అభినయించి ఉండవచ్చు, ఈ విధంగానే అర్థం చేయించి ఉండవచ్చు మరియు ఈ బ్రహ్మ కూడా తెలుసుకున్నారని మీకు తెలుసు. ఇప్పుడు మీరు పురుషార్థం చేస్తున్నారు. ఎవరైతే మంచి రీతిలో సేవ చేస్తారో, వారే ఫరిశ్తాలుగా అవుతారు. ఒకవేళ లెక్కాచారం మిగిలి ఉంటే, అప్పుడు శిక్షలు అనుభవించాల్సి ఉంటుంది. ఇప్పుడు మీరు సమ్ముఖంలో కూర్చొని ఉన్నారు. శివబాబా మీకు వినిపిస్తారు. బ్రహ్మ వినిపిస్తారు అని ఇలా భావించకండి. శివబాబా అంటారు, పిల్లలూ, ఇప్పుడు నాటకం పూర్తవ్వనున్నది. మీరు నాతో యోగం జోడించినట్లయితే పవిత్రంగా అవుతారు. మీకు తెలుసు, ఇప్పుడు ప్రియుడు తీసుకువెళ్ళేందుకు వచ్చారు మరియు మీకు చదివిస్తారు కూడా. ఇది ఎంత అద్భుతము. మీరు ఎంత సౌభాగ్యశాలి కావున ఒక్కరి శ్రీమతంపై నడుచుకోవాలి కదా. మీరు అందరికన్నా శ్రేష్ఠాతి శ్రేష్ఠమైనవారు అని అంటారు. నేను శ్రీ-శ్రీ ని. మిమ్మల్ని శ్రీ-శ్రీగా, శ్రేష్ఠంగా తయారుచేస్తాను. శ్రేష్ఠమైన ప్రపంచాన్ని తయారుచేస్తాను. ఇక్కడ ఎంత పతితంగా ఉన్నారు అయినా తమపై తాము శ్రీ అనే టైటిల్ ను పెట్టించుకుంటారు. మీరు రావణునిపై విజయం ప్రాప్తి చేసుకుంటూ ఉంటారు. మీ ఆత్మ రూపీ సూదిపై తుప్పు పట్టి ఉంది. ఇప్పుడు అయస్కాంతం వచ్చి శుభ్రపరుస్తారు. శుభ్రమైతే తోడుగా వస్తారు. తుప్పు తొలగించుకునేందుకు తండ్రిని స్మృతి చేయండి. మాతలు శ్రీకృష్ణుని నోట్లో వెన్నను చూస్తారు. అది స్వర్గం రూపీ వెన్న. రెండు పిల్లులు పరస్పరంలో కొట్లాడుకుంటాయి, వెన్న శ్రీకృష్ణుడికే లభిస్తుంది. శ్రీకృష్ణుడు ఒంటరిగా ఏమైనా రాజ్యం చేస్తారా. సూర్యవంశీ, చంద్రవంశీ రాజ్యాలు నడుస్తాయి. ఆ తర్వాత మళ్ళీ రాజుల రాజ్యం వస్తుంది. వారు కూడా చాలా కాలం రాజ్యం చేస్తారు. చివర్లో ప్రజలపై ప్రజల రాజ్యం నడుస్తుంది.

పాత్రను అభినయించేందుకు బాబా మనల్ని పంపించారని ఇప్పుడు మీకు తెలుసు. స్వర్గంలో మనం చాలా సుఖంగా ఉండేవారము. 21 జన్మల వారసత్వమని భారత్ లోనే గాయనం చేయబడుతుంది. ఈ కన్యలు 21 జన్మల కోసం వారసత్వాన్ని ఇప్పిస్తారు. బాబా ఎంత మంచి రీతిలో అర్థం చేయిస్తారు, అయినా కూడా కొందరి పాత కుళ్ళిపోయిన అవగుణాలు తొలగవు. బాబా పెద్ద మార్షల్ (సేనాపతి) కూడా. బాబాతో పాటు ధర్మరాజు కూడా ఉన్నారు. ఒకవేళ శ్రీమతంపై నడవకపోతే వారి కుడి భుజంగా ధర్మరాజు కూడా ఉన్నారు. బాబా ఒడిలో జన్మ తీసుకున్న తర్వాత అక్కడకు వెళ్ళి అక్కడ మరణిస్తే, ఎంత నష్టం కలుగుతుంది. శ్రీమతంపై నడవకపోతే మరణిస్తారు. కేవలం బుద్ధి ద్వారా - బాబా, మేము మీవారము అని భావించండి అని ఎంతగా అర్థం చేయిస్తారు. ఈ సమయంలో ప్రపంచమంతా రాతిబుద్ధిగా ఉంది. ఈ బాబా కూడా అంటారు, నేను శాస్త్రాలు మొదలైనవి చదివాను, కానీ ఏమీ తెలిసేది కాదు. ఒకవేళ ఎవరైనా గురువు ద్వారా నాకు ఈ శిక్షణ లభించింది అని అంటే, గురువు నుండి శిక్షణ ఒక్కరికే లభిస్తుందా ఏమిటి? గురువులకు

శిష్యులైతే చాలామంది ఉంటారు. ఒకవేళ గురువు యొక్క శిక్షణ తీసుకుని ఉంటే, గురువు యొక్క పదవిని కూడా తీసుకుని ఉండేవారు. ఇక్కడైతే విషయమే అతీతమైనది. శివబాబా వీరి ద్వారా శిక్షణను ఇచ్చి, అందరి నుండి బుద్ధి యోగాన్ని తొలగించేలా చేస్తారు. ఒక్క దెబ్బతో అన్నింటినీ విడిపించారు. చాలామంది పిల్లలు కూడా ఈ విధంగానే చేసారు. భట్టీ తయారవ్వాల్సి ఉంది, పాకిస్తాన్ లో పిల్లల సంభాళన ఎంతగా జరిగింది. బుద్ధివంతుల బుద్ధి అయిన బాబా కూర్చుని ఉన్నారు. ధాన్యం మంచివి లభించడం లేదని మేము పాకిస్తాన్ ప్రభుత్వానికి చెప్పేవారము. అప్పుడు, ఏది కావాలంటే అది ఎంచుకుని తీసుకువెళ్ళండి అని ఆఫీసర్ వెంటనే చెప్పేవారు. బుద్ధి తాళాన్ని తెరిచేవారు బాబా. కొంతైతే సహనం చేయాల్సి ఉంటుంది. కుమారీలు ఎన్ని దెబ్బలు తింటారు. ఎంతగా స్మృతి చేస్తారు. బాబా, ఇది మీ అద్భుతం, మాకు ఈశ్వరీయ లాటరీ లభిస్తుంది. పిల్లలు ఎంత మధురంగా తయారవ్వాలి, ప్రేమగా నడుచుకోవాలి. ఇంటి వారిని కూడా ఉన్నతంగా చేయాలి. ఒకవేళ రచయిత పారిపోతే, రచన యొక్క పరిస్థితి ఏమవుతుంది. ఇక్కడ సన్యాసుల పాత్ర ఇది, ఆ సమయంలో పవిత్రత యొక్క అవసరముండేది. ఇదంతా ఆట తయారై ఉంది. మొత్తం రాజధాని అంతా ఇక్కడ స్థాపనవుతుంది. సత్యయుగంలో పతితులను పావనంగా తయారుచేయరు. ఈ సంగమయుగమే ప్రసిద్ధమైనది. బాబా అంటారు, కల్ప-కల్పం యొక్క సంగమయుగంలో వస్తానని నేను ఇంతకుముందు కూడా చెప్పాను. వారేమో యుగే-యుగే, తాబేలు, చేప అవతారమని రాసేసారు. మనుష్యులు కూడా సత్యము-సత్యము అంటూ ఉంటారు. ఇది రావణ రాజ్యం కదా. సన్యాసులు సదా శాంతిని కోరుకుంటారు, సుఖాన్ని నమ్మరు. జ్ఞానం సరిగ్గా లేదు అని అంటారు. ప్రపంచంలో సుఖమెక్కడ ఉంది. రాముడు ఉండేవారంటే రావణుడు కూడా ఉండేవాడు, కృష్ణుడు ఉండేవారంటే కంసుడు కూడా ఉండేవాడు మరియు స్వర్గంలో అపారమైన సుఖం ఉండేది. కృష్ణుడిని ఇంతగా ప్రేమిస్తారు. వారైతే స్వర్గంలోనే లభిస్తారు. ఇప్పుడైతే మీ మనోకామన పూర్తవుతుంది. బాబా కృష్ణపురిలోకి తీసుకువెళ్ళేందుకు పురుషార్థం చేయిస్తున్నారని మీకు తెలుసు. కావున బాబాతో చాలా సత్యంగా-స్వచ్ఛంగా ఉండాలి. దాచిపెట్టడం వలన చాలా నష్టం జరుగుతుంది. వినిపించని కారణంగా తప్పు వృద్ధి చెందుతూ ఉంటుంది. బాబా అడుగడుగులో శ్రీమతాన్ని ఇస్తారు, అయినా కూడా ఎవరైనా సలహాపై నడుచుకోకపోతే బాబా ఏం చేస్తారు.

బాబా అర్థం చేయిస్తారు, ఈశ్వరీయ సంతానమైన మీలో చాలా రాయల్టీ (హుందాతనం) మరియు తెలివి ఉండాలి. చాలా ప్రేమగా మీరు అందరికీ తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. పరమపిత పరమాత్మతో మీకున్న సంబంధం ఏమిటి? అని అడుగుతారు. వారైతే స్వర్గ రచయిత కనుక స్వర్గాధిపత్యపు వారసత్వం ఉండాలి. మీకు వారసత్వం ఉండేది, ఓడింపబడ్డారు, మళ్ళీ మీకు ఇస్తారు. ఇక్కడి లక్ష్యము, ఈ లక్ష్మీ-నారాయణులు. తండ్రి తప్పకుండా సత్యయుగం యొక్క రాజ్యభాగ్యాన్నే ఇస్తారు. పిల్లలైన మీరు సేవ చేయాలి. అందరికీ 21 జన్మల కోసం ప్రాణదానమివ్వాలి. మీరే మహాన్ పుణ్యాత్ములు. మీ వంటి పుణ్యాత్ములు ఎవరూ ఉండరు. పుణ్య ప్రపంచంలోకి మీరు వెళ్ళనున్నారు, చాలా మధురంగా అవ్వాలి. వీరు పతితపావనుడైన తండ్రి మరియు దాదా. పిల్లలను వేశ్యాలయం నుండి బయటకుతీసి శివాలయంలోకి తీసుకువెళ్ళేందుకు వచ్చారు, దీనిని రౌరవ నరకమని కూడా అంటారు. ఇక్కడ దుఃఖమే దుఃఖముంది. బాబా వచ్చారు, దుఃఖధామం నుండి బయటకు తీసి సుఖధామంలోకి తీసుకువెళ్ళేందుకు. ఇటువంటి పారలౌకిక మాతా-పితల నుండి సదా సుఖాన్ని తీసుకునేందుకు, కలుసుకునేందుకు మనం వచ్చాము. ఇది చాలా సంతోషకరమైన విషయము. మేము శివాలయాన్ని స్థాపన చేసే భోళానాథ్ భండారీ బాబా వద్దకు వెళ్తామని మీకు సంతోషముంది. స్మృతి కూడా శివుడినే చేయాలి, రథాన్ని చేయకూడదు. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రితో సదా సత్యంగా ఉండాలి, ఏదీ దాచిపెట్టకూడదు. చాలా-చాలా రాయల్టీతో మరియు వివేకంతో నడుచుకోవాలి.

2. 21 జన్మల కోసం ప్రతి ఒక్కరికీ ప్రాణదానాన్ని ఇచ్చే సేవ చేసి, పుణ్యాత్ములుగా అవ్వాలి. ఆత్మ రూపీ సూదిపై ఏదైతే తుప్పు పట్టి ఉందో, దానిని స్మృతి యాత్రలో ఉండి తొలగించుకోవాలి.

వరదానము:- స్నేహంతో ఎగరడము ద్వారా సమీపతను అనుభవం చేసే పాస్ విత్ ఆనర్ భవ

స్నేహం యొక్క శక్తితో పిల్లలందరూ ముందుకు వెళ్తూ ఉన్నారు. స్నేహంతో ఎగరడమనేది శరీరం ద్వారా, మనసు ద్వారా మరియు హృదయం ద్వారా తండ్రికి సమీపంగా తీసుకువస్తుంది. జ్ఞానము,

యోగము, ధారణలలో యథాశక్తి నంబరువారుగా ఉన్నారు కానీ స్నేహంలో ప్రతి ఒక్కరు నంబరువన్ గా ఉన్నారు. స్నేహంలో అందరూ పాస్. స్నేహం యొక్క అర్థమే దగ్గరగా ఉండడము మరియు పాస్ అవ్వడము లేదా ప్రతి పరిస్థితిని సహజంగానే దాటడము. ఇలా సమీపంగా ఉండేవారే పాస్ విత్ ఆనర్ గా అవుతారు.

స్లోగన్:- మాయ మరియు ప్రకృతి తుఫాన్లలో సురక్షితంగా ఉండాలంటే హృదయ సింహాసనాధికారులుగా అవ్వండి.